# మనం





## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం | 17 | అక్టోబర్ | 2026 | పేజీలు:8


## సరస్వతి దేవిగా విజయ దుర్గాదేవి



వివరాలు మెయిన్‌లో...

# నిద్రలేచి... శాశ్వత నిద్రలోకి..!



- మార్నింగ్ వాక్ చేస్తున్న ముగ్గురు వ్యక్తులపై దూసుకెళ్లిన డిసిఎం
- పేట రూరల్ పరిధి బాలెంల ఎక్స్ రోడ్ వద్ద దుర్ఘటన
- ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమం
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ డిఎస్పి సీఐ

3 లో

ఉదయాన్నే నిద్ర లేచి... మార్నింగ్ వాక్ చేసుకుంటన వ్యక్తులకు అదే చివరి క్షణమని ఇక మృత్యువు కబలించి శాశ్వత నిద్రలోకి తీసుకెళ్తుందని అనుకోలేదు... ఘోర రోడ్డు ప్రమాద ఘటన ఇద్దరు వ్యక్తుల నిండు ప్రాణాలు బలి తీసుకొని మరొకరి పరిస్థితి విషమంగా మార్చింది... ఈ దుర్ఘటన సంబంధించి వివరాల్లోకెళ్తే... సూర్యాపేట రూరల్ బాలెంల గ్రామ ఎక్స్ రోడ్ వద్ద నలుగురు వ్యక్తులు మార్నింగ్ వాకింగ్ చేసుకుంటూ ఉండగా ఇందులో ఒక వ్యక్తి మంచినీళ్లు త్రాగుదామని పక్కకు వెళ్లాడు.. ఇంతలోనే జనగాం నుండి సూర్యాపేట వైపు అతి వేగంగా గా వస్తున్న ఒక డీసీఎం వ్యాను బాలెంల స్టేజి వద్ద ఒక్కసారిగా వాకింగ్ చేస్తున్న ముగ్గురు వ్యక్తులను ఢీకొట్టడంతో...

-(సూర్యాపేట, మనం ప్రతినిధి)



వివరాలు మెయిన్‌లో...

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- 15వ సారి 100కు పైగా మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేత
- సుదూర ప్రాంతాలు ఇతర రాష్ట్రాలకు వెళ్లిన మొబైల్లను సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించిన సైబర్ వారియర్స్
- అత్యాశకు పోయి ఆన్లైన్ పెట్టుబడులు పెట్టవద్దు
- డ్రగ్స్ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి
- ప్రజల రక్షణలో పోలీస్ శాఖ అనుక్షణం కృషి జిల్లా ఎస్పీ నరసింహ

## ఎల్‌నినో పరిస్థితులను రైతులు దృష్టిలో పెట్టుకోవాలి

7 లో

- ఎట్టి పరిస్థితుల్లో వరి వేయవద్దు
- రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి
- రాష్ట్ర కార్మిక ,ఉపాధి, శిక్షణ శాఖల కార్యదర్శి దాసరి హరిచందన



# పత్తి రైతులకు రసాయన మందులు పంపిణీ




**తిరుమలగిరి అక్టోబర్ 16 (మనం న్యూస్)** జాతీయ పత్తి ఉత్పాదక పథకంకింద సబ్సిడీ లో పత్తి విత్తనాలు పొందిన రైతులకు ఉలల 60 గ్రాములు,పొటాష్,ఒక కిలో.నీమ్ ఆయిల్ రసాయన మందులను తొండ రైతు వేదిక నందు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వ్యవసాయ విస్తరణ అధికారి మహిత మాట్లాడుతూ జాతీయ పత్తి ఉత్పాదక పథకం ద్వారా గతంలో రైతు వేదిక వద్ద పత్తి విత్తనాలను అందజేశామని విత్తనాలు పొందిన రైతులకు ఇప్పుడు సబ్సిడీలో రసాయన ఎరువులు పంపిణీ చేస్తామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జలాలపురం వ్యవసాయ విస్తరణ అధికారి జె. భవ్య, రైతులు ప్రవీణ్, సాయి కుమార్, విజయ్ శ్రీనివాస్, సైదులు తదితరులు పాల్గొనారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక



**తిరుమలగిరి అక్టోబర్ 16 (మనం న్యూస్)** తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన మాజీ ఎం.పి పి జేరి పోతుల శోభారాణి ఆధ్వర్యంలో నాగులగాని రామారావు, భూతం శ్రీను, రెడ్డి మల్ల దయాకర్, ఉపసర్పంచ్ జి వెంకన్న, కొండ వౌకన్న, కొండ వీరయ్య,కొండ చంద్రయ్య,తదితరులు 20. మంది ఎమ్మెల్యే మందుల సామేలు సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రైతు కమిటీ మెంబర్ చెవిటి వెంకన్న, మండల పార్టీ అధ్యక్షులు సుంకరి జనార్ధన్, మాజీ అధ్యక్షులు వై నరేష్, జుమ్మిలాల్, బత్తుల ల శీను తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి దేవి అలంకారంలో అమ్మవారు

**మేళ్లచెరువు అక్టోబర్ 16 మనం న్యూస్:** స్థానిక వనదుర్గ అమ్మవారి దేవస్థానంలో 28వ దసరా ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఆరవ రోజు అయిన శుక్రవారం అమ్మవారు సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి త్రిశతి పూజ, చండి మహావిద్య, రాజ్యశ్యామల, దశమహావిద్య, పారాయణాలు ఘనంగా నిర్వహించారు.ఉదయం అమ్మవారికి చండి నవ వరణార్చన, పిల్లలకు విద్యాబుద్ధుల కోసం సరస్వతి పూజ, కుంకుమార్చన, పిల్లలకు నాలుక మీద బీజాక్షరాలు లిఖించటం తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగినట్లు అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ వేదమూర్తులు కొంకపాక రాధాకృష్ణమూర్తి, సీతాకుమారి,భాను కిరణ్ శర్మ, సాయి శర్మ,రామకృష్ణ శర్మ,దీపక్ శర్మ,అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# శ్రీ సరస్వతి దేవి అలంకరణలో శ్రీ విజయ దుర్గాదేవి



**శ్రీ సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన విద్యార్థిని విద్యార్థులు**

**నేరేడుచర్ల అక్టోబర్ 16 మనం న్యూస్:** శ్రీదేవి నవరాత్రి దసరా వేడుకలలో భాగంగా మూడవ రోజు శ్రీ విజయ దుర్గాదేవి శ్రీ సరస్వతి దేవి అలంకరణలో మంగళవారం దర్శనమిచ్చారు. నేరేడుచర్ల పట్టణంలోగల శ్రీ విజయదుర్గ దేవి ఆలయం,శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో ఆరవ రోజు శ్రీ దేవీ నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. శ్రీ సరస్వతి దేవి అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం సందర్భంగా విద్యావ్యాప్తికై జ్ఞాపక శక్తి కై ఉద్యోగ ప్రాప్తికై విద్యార్థిని విద్యార్థుల చేత శ్రీ సరస్వతి దేవి అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయాలు భక్తులతో సందడిగా మారాయి.ఆలయ అర్చకులు మొలుగు శ్రీనివాసాచార్యులు,ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు కుంకుమ పూజ నిర్వహించారు.నేరేడుచర్ల పట్టణంతో పాటు మండలంలోని పరిసర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు..దేవీ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆలయాల్లో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనగా,అమ్మవారి దర్శనంతో భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని కనులారా తిలకించారు. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ చైర్మన్ కొనతం ఆదిరెడ్డి, కొనతం చిన్న వెంకటరెడ్డి, ఆకారపు వెంకటేశ్వర్లు, నాగండ్ల శ్రీధర్, కొనతం మంజులారెడ్డి, కొనతం కృష్ణారెడ్డి బాలెన సైదులు పార్వతి, సంకల మద్ధి సత్యనారాయణ రెడ్డి, బెల్లంకొండ శేఖర్, కొనతం రామిరెడ్డి, కొనతం శ్రీనివాస్ రెడ్డి దంపతులు, వేమిరెడ్డి శంకర్ రెడ్డి,కొనతం లచ్చిరెడ్డి నేనే ఉండు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాదం పంపిన నిర్వహించారు.

# నూతన పిరమిడ్ ధ్యాన మందిరానికి భూమి పూజ

**పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**ఎకరం భూమి దానం చేసిన మెరుగు గోపాల్ చైతన్య లత**



**భూదాన్ పోచంపల్లి అక్టోబర్ 16 (మనం న్యూస్):** నిత్య జీవితంలో పని ఒత్తిడిని తగ్గించుకొని సంపూర్ణ ఆరోగ్యం పొందేందుకు ధ్యానం ఎంతగానో దోహదపడుతుందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.మానసిక ప్రశాంతతో పాటు ఆరోగ్యకరమైన జీవనం కోసం ప్రతి ఒక్కరు ధ్యానాన్ని అలవాటు చేసుకోవాలని ఆయన తెలిపారు.పోచంపల్లి పురపాలక కేంద్రంలో పోచంపల్లి స్పిరిచువల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించనున్న నూతన పిరమిడ్ ధ్యాన మందిరానికి ఆయన భూమి పూజ చేశారు,అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి వేగవంతమైన జీవితంలో మానసిక ఒత్తిడిని అధిగమించేందుకు ధ్యానం ఎంత ఉపయోగపడుతుందని ప్రజలు ఆరోగ్యం మానసిక ప్రశాంతత కోసం ఇంత పెద్ద ధ్యాన మందిరాన్ని నిర్మించడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమం కోసం ఎకరం భూమిని దానం చేసిన మెరుగు గోపాల్ చైతన్య లత దంపతులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో పోచంపల్లి మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్,పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్,పిఎసిఎస్ చైర్మన్ పాక మల్లేష్ యాదవ్,ధ్యాన మందిర నిర్వాహకులు పూల లతా నరసింహ,చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భారత లవ్ కుమార్,జాతీయ బీసీ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యనారాయణ, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వంగూరి పాండు,మాజీ ఇంచార్జ్ సర్పంచ్ గడ్డం వెంకటేష్,కౌన్సిలర్లు కొండమడుగు ఎల్ల స్వామి,రావుల జంగయ్య కో ఆప్షన్ సభ్యులు బోడ రమాదేవి,మద్ది మధుసూదన్ రెడ్డి,నాయకుడు శెట్టి శ్రీనివాస్,నిర్వాహక బృందం,సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి కుంకుమార్చనతో మార్మోగిన శ్రీ మార్కండేశ్వరాలయం

**భక్తులకు ఘనంగా అన్నప్రసాద వితరణ!**

**చదువుల తల్లి సరస్వతి దేవి కృపాకటాక్షాలతో విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును సాధించాలి**



**చండూరు, అక్టోబర్ 16: మనం న్యూస్:** చండూరు పట్టణంలోని ప్రసిద్ధ శ్రీ మార్కండేశ్వర స్వామి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజైన శుక్రవారం అమ్మవారు సర్వశక్తి స్వరూపిణి, విద్యాదాయిని అయిన జగన్మాత సరస్వతి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజాము నుంచే ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అమ్మవారికి వేదమంత్రోచ్ఛారణల మధ్య ప్రత్యేక అభిషేకాలు, అలంకరణలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సామూహిక కుంకుమార్చన కార్యక్రమంలో చండూరు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద సంఖ్యలో భక్తిశ్రద్ధలతో విచ్చేసి పాలుపంచుకున్నారు. లోకకల్యాణం కోసం, కుటుంబసభ్యుల శ్రేయస్సు కోరుతూ అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు.

## సరస్వతి దేవి అనుగ్రహం కోసం ప్రత్యేక ప్రార్థనలు

చదువుల తల్లి సరస్వతి దేవిగా అమ్మవారు దర్శనమివ్వడంతో విద్యార్థులు, యువత అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యను అభ్యసించే ప్రతి ఒక్క విద్యార్థికి ఆ అమ్మవారి కృపాకటాక్షాలు మెండుగా లభించి, వారు రాణించాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అర్చకులు ఆశీర్వదించారు...( అన్నప్రసాద వితరణ ).... పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు దేవాలయ కమిటీ సభ్యులు మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# పాత కేసులో నిందితుడి అరెస్టు



**మేళ్లచెరువు అక్టోబర్ 16 (మనం న్యూస్):** మేళ్లచెరువు గ్రామానికి చెందిన ఓ నిందితుడిని పాత కేసు కు సంబంధించి, అరెస్టు చేసి కోర్టుకు పంపినట్లు మేళ్లచెరువు ఎస్ఐ నవీన్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా 2015 వ సంవత్సరంలో గ్రామానికి చెందిన పిల్లుట్ల బ్రహ్మం ఓ కేసు నిందితుడిగా ఉన్నాడని, న్యాయస్థానానికి విచారణకు హాజరు కాకపోవడంతో అరెస్టు వారంటు జారీ అయిందని, దీంతో శుక్రవారం అరెస్టు చేసి కోర్టుకు పంపగా న్యాయమూర్తి జైలుకు పంపినట్లు ఎస్సై తెలిపారు.

# నేడు బహిరంగ వేల ములు

**మేళ్లచెరువు అక్టోబర్ 16 మనం న్యూస్:** స్థానిక శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి వారి దేవాలయంలో నేడు అనగా శనివారం వివిధ రకాల సామాగ్రిని అమ్ముకునేందుకు,హక్కులు పొందుటకై బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగేళ్ల శంబిరెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు దేవాలయ ప్రాంగణంలో కొబ్బరికాయలు పూజా సామాగ్రి పండ్లు అమ్ముకునే హక్కు, మరియు లడ్డు పులిహోర ప్రసాదం అమ్ముకునే హక్కు, పూలు అమ్ముకునే హక్కు, కొబ్బరి చిప్పలు సేకరించుకునే హక్కు, నేటి నుండి శివరాత్రి ఐదు



రోజుల మినహా సంవత్సరం వరకు ఈ వేలంపాట వర్తిస్తుందని ఈవో తెలిపారు. ఈ బహిరంగ వేలంలో అధిక సంఖ్యలో పాటదారులు పాల్గొనాలని ఈవో కోరారు.

## ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై సమగ్ర విచారణ జరపాలి




**▶▶ మహాదేవపూర్‌లో అర్హులకు న్యాయం చేయాలని తహసీల్దార్, ఎంపీడీఓ లకు వినతి**

**బీబీనగర్, అక్టోబర్16 (మనం న్యూస్) :** ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపుల్లో నిజమైన నిరుపేదలకు న్యాయం జరిగేలా మరోసారి సమగ్ర సర్వే నిర్వహించి, అర్హులను గుర్తించాలని మహాదేవపూర్ గ్రామ ప్రజలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బీబీనగర్ మండల తహసీల్దార్ శ్యాంసుందర్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి లకు శుక్రవారం వినతిపత్రం సమర్పించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ఉద్దేశం ఇల్లు లేని పేదలకు సొంతింటి కలను సాకారం చేయడమేనని, అలాంటి సంక్షేమ పథకంలో రాజకీయ జోక్యానికి, పక్షపాతానికి తావుండకూడదని గ్రామ ప్రజలు స్పష్టం చేశారు. నిజంగా ఇళ్లు లేని నిరుపేద కుటుంబాలు, శిథిలావస్థలోని ఇళ్లలో నివసిస్తున్న పేదలను గుర్తించి, పారదర్శకంగా అర్హతల ఆధారంగా ఇళ్లను కేటాయించాలని కోరారు. అర్హులను పక్కనపెట్టి అనర్హులకు లబ్ధి చేకూరితే పథకం లక్ష్యం దెబ్బతింటుందని పేర్కొంటూ, ఇళ్ల కేటాయింపులపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. క్షేత్రస్థాయిలో మరోసారి సర్వే నిర్వహించి, వాస్తవ పరిస్థితులను పరిశీలించి, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అధికారులు ఈ అంశాన్ని నిర్లక్ష్యం చేయకుండా పారదర్శకమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ బీబీనగర్ మండల అధ్యక్షుడు పచ్చిమట్టల వంశీ గౌడ్, మాజీ వార్డు సభ్యుడు మునిగాల మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన సర్పంచ్ శ్రీకాంత్ గౌడ్

**▶▶ రాఘవాపురం అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతాం**



**బీబీనగర్, అక్టోబర్ 16 (మనం న్యూస్):** మండలంలోని రాఘవాపురం గ్రామంలో గ్రామ సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు సులభంగా అందేలా చర్యలు తీసుకోవడంలో భాగంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సిద్దగోని శ్రీకాంత్ గౌడ్ ప్రజలకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు, ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సిలివేరు కవిత మహేష్, వార్డు సభ్యులు దొంతిరెడ్డి రాజశేఖరరెడ్డి, తోరుపునూరి రవి, న్యాలపట్ల అజయ్, జక్కి నగేష్, గుంటిమిది విజయలక్ష్మి, గ్రామ కార్యదర్శి కవిత, వీఆర్ఏ రాజమణి, రేషన్ డీలర్ వసంతతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




**▶▶ నిద్రలేచి...శాశ్వత నిద్రలోకి..!**

**▶▶ మార్నింగ్ వాక్ చేస్తున్న ముగ్గురు వ్యక్తులపై దూసుకెళ్లిన డిసిఎం**

**▶▶ పేట రూరల్ పరిధి బాలెంల ఎక్స్ రోడ్ వద్ద దుర్ఘటన**

**▶▶ ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందగా మరొకరి పరిస్థితి విషమం**

**▶▶ సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ డిఎస్పి సీఐ**

**సూర్యాపేట అక్టోబర్ 16 (మనం ప్రతినిధి)** ఉదయాన్నే నిద్ర లేచి... మార్నింగ్ వాక్ చేసుకుంటున వ్యక్తులకు అదే చివరి క్షణమని ఇక మృత్యువు కబలించి శాశ్వత నిద్రలోకి తీసుకెళ్తుందని అనుకోలేదు... ఘోర రోడ్డు ప్రమాద ఘటన ఇద్దరు వ్యక్తుల నిండు ప్రాణాలు బలి తీసుకొని మరొకరి పరిస్థితి విషమంగా మార్చింది... ఈ దుర్ఘటన సంబంధించి వివరాల్లోకెళ్తే... సూర్యాపేట రూరల్ బాలెంల గ్రామ ఎక్స్ రోడ్ వద్ద నలుగురు వ్యక్తులు మార్నింగ్ వాకింగ్ చేసుకుంటూ ఉండగా ఇందులో ఒక వ్యక్తి మంచినీళ్లు త్రాగుదామని పక్కకు వెళ్లాడు.. ఇంతలోనే జనగాం నుండి సూర్యాపేట వైపు అతి వేగంగా గా వస్తున్న ఒక డీసీఎం వ్యాను బాలెంల స్టేజి వద్ద ఒక్కసారిగా వాకింగ్ చేస్తున్న ముగ్గురు వ్యక్తులను ఢీకొట్టడంతో... ఆలకుంట నాగరాజు (39) గుర్రం సైదులు (43) అక్కడికక్కడే మృతి చెందారు. బొల్లె జానయ్య మరో వ్యక్తి తీవ్ర గాయాలపాలై చికిత్స నిమిత్తం ఏరియా హాస్పిటల్ కు తరలించారు అక్కడ కూడా పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాదుకు తరలించారు. ఈ దుర్ఘటనతో బాలెంల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.. మృతి చెందిన ఇద్దరు.తీవ్ర గాయాల పాలైన మరో వ్యక్తి నిరుపేదలు రోజువారి కూలీ చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. ఇంతలోనే ఈ రోడ్డు ప్రమాద సంఘటన ఆ కుటుంబాలను రోడ్డున పడేశాయి పెద్దదిక్కు కోల్పోవడంతో ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ వద్ద మృతుల కుటుంబాల రోదనలు మిన్నంటాయి..

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

రోడ్డు ప్రమాద సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ నరసింహ డి.ఎస్.పి ప్రసన్నకుమార్ రూరల్ రాజశేఖర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... సూర్యాపేట జిల్లా ప్రజలందరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటిస్తూ ప్రమాదాలను నివారించాలని విజ్ఞప్తి చేశారు. మన ప్రాణాలను కాపాడుకోవడంతో ఆ పాటు ఇతరుల ప్రాణాలకు కూడా భద్రత కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఉదయం వేళల్లో మార్నింగ్ వాక్ చేసే వారు జాతీయ రహదారులు, ఆర్అండ్‌బి రహదారులు, రద్దీగా ఉండే ప్రధాన రహదారులపై నడవకూడదని సూచించారు. మైదానాలు, పార్కులు, అందుబాటులో ఉన్న వెంచర్స్ లాంటి సురక్షితమైన ప్రదేశాల్లోనే సాగించాలని అన్నారు. రోడ్డు దాటేటప్పుడు ఇరువైపులా వాహనాల రాకపోకలను గమనించి జాగ్రత్తగా దాటాలని తెలిపారు. రహదారుల పక్కన ఉన్న గ్రామాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని కోరారు. శీతాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో తెల్లవారుజామున పొగమంచు కారణంగా ఎదురుగా వచ్చే వాహనాలు స్పష్టంగా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా ప్రమాద సూచిక బోర్డులు, బ్లాక్ స్పాట్లు, తరచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతాల వద్ద వాహనదారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# ఎయిమ్స్ బీబీనగర్‌లో ఘనంగా ప్రపంచ అనాటమీ దినోత్సవం

**▶▶ విద్యార్థుల్లో పరిశోధనా నైపుణ్యాలు, సృజనాత్మకతకు ప్రోత్సాహం**



**బీబీనగర్, అక్టోబర్ 16, (మనం న్యూస్) :** ఎయిమ్స్ బీబీనగర్లోని అనాటమీ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ అనాటమీ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వైద్య విద్యార్థుల్లో శరీర నిర్మాణ శాస్త్రంపై అవగాహన పెంపొందించడంతో పాటు, పరిశోధన, శాస్త్రీయ రచన, సృజనాత్మకతను ప్రోత్సహించే లక్ష్యంతో ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అమిత అగర్వాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ, వైద్య విద్యలో ఆసక్తి, జిజ్ఞాస, నిరంతర అభ్యాసం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. మృతదేహాలపై నిర్వహించే శరీర విచ్ఛేదన ప్రక్రియలో విద్యార్థులు సమష్టిగా పాల్గొని నేర్చుకోవడం ద్వారా వైద్య విద్యకు పటిష్ఠమైన పునాది ఏర్పడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 'అనాటోఆర్ట్' జాతీయ స్థాయి ఈ-పోస్టర్ పోటీని, 'అనాటోస్క్రిప్ట్ బూట్క్యాంప్' పేరుతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శరీర నిర్మాణ శాస్త్రానికి సంబంధించిన అంశాలపై విద్యార్థుల్లో సృజనాత్మకతను ప్రోత్సహించడంతో పాటు, శరీర విచ్ఛేదన సమయంలో గుర్తించిన శరీర నిర్మాణ వైవిధ్యాలను శాస్త్రీయంగా



నమోదు చేసి పరిశోధనా వ్యాసాల రూపంలో ప్రచురించే విధానాలపై ఎంబీబీఎస్ విద్యార్థులకు శిక్షణ అందించారు. ఈ సందర్భంగా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అమిత అగర్వాల్, డీన్ (అకడమిక్స్) అభినందించి సత్కరించారు. అనంతరం వైద్య విద్యకు తమ దేహాలను దానం చేసిన దాతలకు ఘనంగా నివాళులర్పించారు. వైద్య విద్యార్థులకు శరీర నిర్మాణ శాస్త్రాన్ని నేర్చుకునేందుకు తమ దేహాలను అందించడం ద్వారా దాతలు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని, వారి త్యాగం భవిష్యత్తులో నైపుణ్యం కలిగిన, మానవతా విలువలు కలిగిన వైద్యుల తయారీకి ఎంతగానో దోహదపడుతుందని నిర్వాహకులు కొనియాడారు.

# రామునిగుండ్ల తండ అభివృద్ధికి కృషి చేస్తున్న సర్పంచ్ గోపీ నాయక్



- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో ప్రజలకు మరింత సౌలభ్యం
- ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం, ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

**బీబీనగర్, అక్టోబర్ 16 (మనం న్యూస్):** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేందుకు రామునిగుండ్ల తండ సర్పంచ్ బానోతు గోపీ నాయక్ కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా మండలంలోని రామునిగుండ్ల తండ గ్రామపంచాయతీ పరిధిలో స్మార్ట్ రేషన్ కార్డుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు గోపీ నాయక్ మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రేషన్ లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామీణ ప్రజలకు ఉపయోగకరంగా నిలుస్తున్నాయని, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కారానికి, నియోజకవర్గ అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులకు చేరేలా ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రావణి-శ్రీనివాస్, రేషన్ డీలర్ రెడ్డి నాయక్, వార్డు సభ్యులు రవి నాయక్, పాచ్య నాయక్, సుధాకర్ నాయక్, బాలు నాయక్, మంగీతి చంద్రు నాయక్, మహిళలు, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సభావట్ భాషా మృతి బాధాకరం

- మృతుడి కుటుంబానికి బీఆర్ఎస్ నేత కేతావత్ బీల్యా నాయక్ రూ.5,000 ఆర్థిక సాయం



**చందంపేట మండలం అక్టోబర్ (మనం న్యూస్):** చందంపేట మండల పరిధిలోని బండమీది తండాకు చెందిన సభావట్ భాషా గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బీల్యా నాయక్ అన్నారు. భాషా మృతి విషయం తెలుసుకున్న ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి అండగా నిలిచే ఉద్దేశంతో రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, ఈ కష్ట సమయంలో వారికి తన సానుభూతి ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రమేష్ నాయక్, బాణావత్ రమేష్, హరి నాయక్, భాను, కుమార్, రవీందర్, బద్రు, లచ్చిరాం, దినేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

- సర్పంచ్ మామిడి శోభ శ్రీనివాస్ విజన్ టెక్నీషియన్ చామంతి



**పెన్ పహాడ్ అక్టోబర్ 16 (మనం న్యూస్):**వివిధ ఆస్పత్రుల నుండి విచ్చేసి గ్రామాల్లో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలను గ్రామాల్లోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మామిడి శోభ శ్రీనివాస్, సూర్యాపేట అరుణ కంటి ఆసుపత్రి విజన్ టెక్నీషియన్ చింతకాయల చామంతి అన్నారు శుక్రవారం మండల పరిధిలోని అనంతారం గ్రామంలో అరుణ కంటి వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో పాల్గొని మాట్లాడారు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కంటిచూపు మెరుగుపరుచుకునేందుకు ఇలాంటి అవకాశాలు వస్తాయని వాటిల్లో కంటి పరీక్షలు నిర్వహించుకొని అవసరమైతే శాస్త్ర చికిత్సలు చేయించుకోవాలని కోరారు గ్రామానికి చెందిన 40 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 20 మందికి ఆపరేషన్ కోసం ఆసుపత్రికి సిఫారసు చేసిన తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సోమయ్య, వైద్యసిబ్బంది సైదులు, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు అక్షరాభ్యాసం, విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

- కనకదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు
- అమ్మవారి కృపతో విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును సాధించాలి
- ఉత్సవ నిర్వాహకులు అనంత చంద్రశేఖర్ గౌడ్



**చండూరు, అక్టోబర్ 16 మనం న్యూస్ :**చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేటలో శ్రీశ్రీశ్రీ కనకదుర్గ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో, వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆరవ రోజు జగజ్జనని అయిన చదువుల తల్లి సరస్వతి మాత అలంకారంలో అమ్మవారు భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. విద్యాదాయిని అయిన సరస్వతి దేవిని దర్శించుకోవడానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు భారీగా తరలివచ్చారు.

### చిన్నారులకు అక్షరాభ్యాసం.. పుస్తకాల పంపిణీ

ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని కనకదుర్గ యూత్ అసోసియేషన్ మరియు ఉత్సవ కార్యనిర్వాహకులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో చిన్నారులకు వేద పండితుల సమక్షంలో అక్షరాభ్యాస మహోత్సవం ఘనంగా నిర్వహించారు. అలాగే విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అనంత చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ.. 'ఆ చల్లని తల్లి సరస్వతి మాత కృప వల్ల విద్యార్థులందరూ చదువులో రాణించి మంచి భవిష్యత్తును సాధించాలి, ఉన్నత శిఖరాలను అధిరోహించి మంచి స్థానాల్లో నిలదొక్కుకోవాలని ఆ అమ్మవారి యొక్క ఆశీస్సులు ఎల్లప్పుడూ విద్యార్థులపై ఉంటాయని ఆకాంక్షించారు...... ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం పూజానంతరం కుమార్చన కార్యక్రమం , సాయంత్రం 7గంటలకు అన్న ప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు కనకదుర్గ యూత్ అసోసియేషన్ శరన్నవరాత్రి ఉత్సవ కార్యనిర్వాహకులు అనంత చంద్రశేఖర్ గౌడ్ తెలిపారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలలో చండూర్ పరిసర ప్రాంతాల మహిళలు భక్తులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు..

# జైనపల్లిలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ వైద్య శిబిరం

- 120 మందికి పోర్టబుల్ ఎక్స్రేతో స్క్రీనింగ్
- 80 మంది నుంచి రక్త నమూనాల సేకరణ

**బీబీనగర్, అక్టోబర్ 16 (మనం న్యూస్):** క్షయవ్యాధి రహిత భారత్ లక్ష్యంగా నిర్వహిస్తున్న టీబీ ముక్త్ భారత్ అభియాన్లో భాగంగా బీబీనగర్ మండలం జైనపల్లి గ్రామంలో శుక్రవారం ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. కొండమడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో పోర్టబుల్ ఎక్స్రే యంత్రం ద్వారా 120 మందికి క్షయవ్యాధి అనుమానిత లక్షణాల గుర్తింపునకు స్క్రీనింగ్ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ నక్కిర్తి హేమలత గణేష్ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం, వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన చికిత్స అందించడం ఇటువంటి శిబిరాల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. శిబిరంలో భాగంగా 80 మంది నుంచి రక్త నమూనాలను సేకరించి, రక్తంలో చక్కెర స్థాయిల పరీక్షలతో పాటు ఇతర సాధారణ వైద్య పరీక్షల నిమిత్తం భువనగిరిలోని తెలంగాణ డయాగ్నోస్టిక్ హబ్కు పంపించారు. క్షయవ్యాధి అనుమానిత లక్షణాలు ఉన్నవారిని గుర్తించి తదుపరి వైద్య పరీక్షలు, అవసరమైన చికిత్సకు మార్గనిర్దేశం చేయడంపై వైద్య సిబ్బంది దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎం. చంద్రమౌళి, పీహెచ్సీ కొండమడుగు వైద్యాధికారి డాక్టర్ జి.ఆర్. శ్రవణ్ కుమార్, వార్డు సభ్యులు అమరేందర్ రెడ్డి, గణేష్, రజిత రమేష్, నర్సింహులు, రాధిక రమేష్, మోతె కుమార్, ఎస్. అనురాధ, పంచాయతీ కార్యదర్శి రమణారెడ్డి, పీహెచ్సీ హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ పి. ప్రభాకర్, హెల్త్ సూపర్వైజర్ అరుణ, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ శాంతి, ల్యాబ్ టెక్నీషియన్ నర్సయ్య, ఎంపీహెచ్ఏ వెంకట రమణారెడ్డి, ఏఎన్ఎంలు విజయశ్రీ, కృష్ణవేణి, ఆశా కార్యకర్తలు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

### టీబీ లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయవద్దు..

రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, రాత్రిపూట చెమటలు పట్టడం, ఆకలి తగ్గడం, కారణం లేకుండా బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి పరీక్షలు చేయించుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ సూచించింది. వ్యాధిని ముందుగానే గుర్తించి చికిత్స తీసుకోవడం ద్వారా క్షయవ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని పేర్కొంది.



# పట్టభద్రులారా.. ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోండి

- **ఉద్యోగులు, నిరుద్యోగుల సమస్యలపై ప్రభుత్వాలను నిలదీయాలి**
- **బీజేపీ రాష్ట్ర కార్యదర్శి తూటుపల్లి రవికుమార్ పిలుపు**



దేవరకొండ అక్టోబర్ 16 (మనం న్యూస్): అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వామి కావాలని బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తూటుపల్లి రవికుమార్ పిలుపునిచ్చారు. దేవరకొండ అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్ కన్వీనర్ నక్క వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్సీ ఓటరు నమోదు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేయడంలో, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని రవికుమార్ విమర్శించారు. అనంతరం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఉద్యోగులకు పీఆర్సీ అమలు, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన వంటి అంశాల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో జాప్యం చేస్తోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ప్రకటించినప్పటికీ ఉద్యోగ నియామకాల విషయంలో ఆశించిన స్థాయిలో పురోగతి కనిపించడం లేదని అన్నారు. ఉద్యోగులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను శాసనమండలిలో బలంగా వినిపించేందుకు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కీలకమని పేర్కొన్నారు. విద్యావంతుల సమస్యలపై ప్రశ్నించే సమర్థవంతమైన ప్రతినిధిని ఎన్నుకోవాలంటే అర్హులైన పట్టభద్రులందరూ ముందుగా తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు.

**ఓటరు నమోదుపై విస్తృత అవగాహన కల్పించాలి**

ఎమ్మెల్సీ ఓటరు నమోదు ప్రక్రియపై పట్టభద్రులకు అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునేలా బీజేపీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని రవికుమార్ కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, విద్యావంతులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకొని ప్రజా సమస్యల పరిష్కారంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, బీజేపీ నల్గొండ జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ జల్లా భాస్కర్, దేవరకొండ పట్టణ అధ్యక్షులు వస్కుల సుధాకర్, రూరల్ మండల అధ్యక్షులు రాము నాయక్, ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్రం ఉదయ్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు చండీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.అర్హులైన పట్టభద్రులు ఎమ్మెల్సీ ఓటరుగా నమోదు చేసుకొని తమ ప్రజాస్వామ్య హక్కును కాపాడుకోవాలని సమావేశంలో నాయకులు పిలుపునిచ్చారు.

# ఆకలి తీర్చి.. అమ్మవారి సేవలో యువత



- **అభంగాపురంలో అన్నదానానికి భక్తజనం బారులు..**
- **1,000 మందికి అన్నప్రసాదం**
- **ఐదేళ్లుగా అప్రతిహతంగా దుర్గాభవాని నవరాత్రి ఉత్సవాలు.. సేవలో యువత ప్రత్యేక ముద్ర**

మాడుగులపల్లి అక్టోబర్ 16 (మనం న్యూస్): అమ్మవారి నామస్మరణతో మార్మోగుతున్న మాడుగులపల్లి మండలం అభంగాపురం గ్రామంలో భక్తి పరవళ్లు తొక్కింది. దుర్గాభవాని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శ్రీ దుర్గాభవాని యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి భక్తులు భారీగా తరలివచ్చారు. సుమారు 1,000 మందికి అన్నప్రసాదాన్ని అందించి నిర్వాహకులు సేవాభావాన్ని చాటుకున్నారు. అమ్మవారి ఆరాధనతో పాటు అన్నార్తుల ఆకలి తీర్చడమే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. నవరాత్రి ఉత్సవాల ఐదో వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని దోసకాయల అశోక్, జవాజి వంశీ సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత అమ్మవారికి ప్రత్యేక పూజలు, సేవా కార్యక్రమాలు నిర్వహించి అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.

**ఐదేళ్లుగా భక్తి వైభవం**

అభంగాపురంలో శ్రీ దుర్గాభవాని యూత్ ఆధ్వర్యంలో ఐదేళ్లుగా నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రతి సంవత్సరం వినూత్న ఆధ్యాత్మిక కార్యక్రమాలతో అమ్మవారి ఉత్సవాలను వైభవోపేతంగా జరుపుతున్నారు. అగ్నిగుండాలు, బోనాలు, కుంకుమార్చన వంటి కార్యక్రమాలతో భక్తులను ఆకట్టుకుంటున్నారు. గ్రామ ప్రజల సహకారంతో ఉత్సవాలను విజయవంతంగా కొనసాగిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

**ఉత్సవాలే కాదు.. సేవలోనూ ముందంజ!**

పండుగలు, ఉత్సవాలకే పరిమితం కాకుండా ప్రజాసేవలోనూ తమదైన ముద్ర వేయాలనే లక్ష్యంతో యువత ముందుకు సాగుతోంది. అమ్మవారి ఆశీస్సులతో భక్తులకు అన్నప్రసాదం అందించడం సంతోషంగా ఉందని నిర్వాహకులు తెలిపారు. భక్తి, ఐక్యత, సేవాభావమే తమ ఉత్సవాల ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కడియం సైదులు, కడియం నాగయ్య, కొల్లు కృష్ణ, చిలిపిరెడ్డి సుఖేందర్ రెడ్డి, పగిళ్ల సైదులు, దోసకాయల అశోక్, జవాజి వంశీ, మోదల శ్రీకాంత్, కడియం కరుణాకర్, కుంచం లక్ష్మయ్య, కుంచం చరణ్, కోరే అభి, మధు, ఈశ్వర్, విష్ణు, రాహుల్, శివ, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి రూ.5 లక్షల విరాళం



- **భక్తిభావంతో భారీ విరాళం ప్రకటించిన నేనావత్ కిషన్ నాయక్ దంపతులు**

దేవరకొండ అక్టోబర్ 16(మనం న్యూస్): దేవరకొండ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి ప్రముఖ దాత నేనావత్ కిషన్ నాయక్, ఆయన ధర్మపత్ని శ్రీమతి నేనావత్ ప్రవళిక నాయక్ దంపతులు రూ.5 లక్షల భారీ విరాళాన్ని ప్రకటించి తమ భక్తిభావాన్ని, దాతృత్వాన్ని చాటుకున్నారు. పట్టణంలో అత్యంత వైభవంగా రూపుదిద్దుకుంటున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలనే సంకల్పంతో ఈ విరాళాన్ని ప్రకటించినట్లు తెలిపారు. ఆలయ నిర్మాణ పనులు ముందుకు సాగడంతోపాటు భవిష్యత్తులో స్వామివారి నిత్య కైంకర్యాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ఈ విరాళం ఉపయోగపడుతుంది. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, పట్టణ ప్రముఖులు కిషన్ నాయక్-ప్రవళిక నాయక్ దంపతులను ప్రత్యేకంగా అభినందించారు. దైవకార్యానికి ఉదారంగా విరాళం ప్రకటించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆలయ నిర్మాణం విజయవంతంగా పూర్తికావడానికి దాతలు, భక్తులు తమ వంతు సహకారం అందించాలని ఆకాంక్షించారు. దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలుగా నిలవడమే కాకుండా ప్రజల్లో భక్తిభావాన్ని, ధార్మిక చింతనను పెంపొందిస్తాయని భక్తులు పేర్కొన్నారు. ఇలాంటి పవిత్ర కార్యాలకు దాతలు ముందుకు రావడం సమాజానికి స్ఫూర్తిదాయకమని అన్నారు.శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయ నిర్మాణానికి సహకారం అందించిన నేనావత్ కిషన్ నాయక్, ప్రవళిక నాయక్ దంపతులకు స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, వారు ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని భక్తులు ఆకాంక్షించారు.



# విద్యుత్తు షాక్ తో మహిళ మృతి

పెన్ పహాడ్ అక్టోబర్ 16 (మనం న్యూస్): ప్రమాదవశత్తు విద్యుత్ షాక్ తో మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని దుబ్బతండ ఆవాస గ్రామం గంగ్లి తండాలో శుక్రవారం చోటు చేసుకుంది ఎస్సై బాలు నాయక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామానికి చెందిన మాలోత్ జ్యోతి (35 )తన సొంత గృహంలో కరెంటు బల్బు వేయడం కోసం విద్యుత్ బోర్డులో ప్లగ్ పెడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిందని తెలిపారు మృతురాలికి ఇద్దరు పిల్లలు, భర్త ఉన్నట్లు తెలిపారు భర్త బాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు జ్యోతి మృతితో గ్రామంలో విషాద ఛాయలుఅలుముకున్నాయి తండాలో వరుసగా విద్యుత్ షాక్ కు గురై మరణాలుసంభవిస్తుండడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు గ్రామంలో ఇది రెండో మరణం సంభవించిందని గ్రామస్తులు తెలిపారు



# దూపహాడ్ లో ఘనంగా అన్న ప్రసాద వితరణ

- **భక్తి శ్రద్ధలతో దేవి నవరాత్రి పూజలు**
- **అన్న ప్రసాద వితరణను ప్రారంభిస్తున్న సర్పంచ్ కమలమ్మ,ఉత్సవ కమిటీ అధ్యక్షులు కోటేశ్వరరావు**



పెన్ పహాడ్ అక్టోబర్ 16(మనం న్యూస్):మండలంలోని దూపహాడ్ గ్రామంలో శ్రీ దుర్గ రామలింగేశ్వర స్వామి ఆలయం వద్ద దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు పద్దతి కోటేశ్వరరావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు శుక్రవారం అన్నప్రసాద వితరణను అందించారు ఈ అన్న ప్రసాద వితరణను సర్పంచ్ నన్నెపంగ కమలమ్మ సైదులు, ఉత్సవ కమిటీ సభ్యులు జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాజీ జడ్పీటీసీ పిన్నని కోటేశ్వరరావు,మాజీ పిఎసిఎస్ చైర్మన్ మల్లెపల్లి కరుణాకర్,స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కనకదుర్గ దేవి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఉండాలని ఆమె అన్నారు అన్న ప్రసాద వితరణ మహా పుణ్య కార్యమని అన్నారు కమిటీ సభ్యులు,ఉప సర్పంచ్ ఆర్ని నరేష్ కుమార్ మాట్లాడుతూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో హనీ రైస్ మిల్ యాజమాన్యం మేకపోతుల సంతోష్, మల్లెపల్లి కరుణాకర్ తో పాటు గ్రామానికి చెందిన పలువురు దాతల సహకారంతో అన్నప్రసాదం నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో అన్నప్రసాదాన్ని స్వీకరించారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎల్ 27 లిఫ్ట్ వైస్ చైర్మన్ దొంగరి సోమేశ్వరరావు, నాయకులు దొంగరి సైదులు,పిన్నని జనార్దన్,పెద్దపోలు సునీల్, గుగ్గిళ్ల శ్యాంసన్, బొల్లెపల్లి ఉదయ్, మల్లెపల్లి వీరభద్రా,వార్డ్ సభ్యులు చింతమల్ల నవీన్, గోపగాని సుజాత శ్రీనివాస్,పత్తిపాక జ్యోతి,పిన్నని సందీప్, నేమానందం వీరబాబు, ఉత్సవ కమిటీ సభ్యులు బోలిశెట్టి సైదులు,ఆర్ని శ్రీనివాస్,ఆర్ని కోటయ్య తదితరులు పాల్గొన్నారు...

# కాంట్రాక్టు పద్ధతిలో పోస్టు భర్తీకై అభ్యర్థుల నుంచి దరఖాస్తుకు ఆహ్వానం

**సూర్యాపేట టౌన్, అక్టోబర్ 15, మనం న్యూస్:** జాతీయ ఆరోగ్య మిషన్, ఎన్ టి ఈ పి లో భాగంగా కాంట్రాక్టు పద్ధతిలో డిఓటి, టిబి హెచ్ఐవి నందు కాంట్రాక్టు పద్ధతిన పోస్టు భర్తీ చేసేందుకు అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 23 నుంచి 29 వరకు జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని డిఎంహెచ్ఓ పెండెం వెంకట రమణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కుంకుమార్చన, సాంస్కృతిక కార్యక్రమాలు



**యాదాద్రిభువనగిరి, అక్టోబర్ 16 (మనం ప్రతినిధి) :** శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఆజాద్ రోడ్డులోని శ్రీరామ భక్త భజన మండలిలో ఏర్పాటుచేసిన మండపంలో 6వ రోజు మహా సరస్వతి దేవి అలంకరణలో దుర్గామాత భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన కుంకుమార్చన కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన నిర్వహించారు. శ్రీరామ భక్త భజన మండలి ఆలయ చైర్మన్, మేనేజింగ్ ట్రస్టీ సిద్దుల సోమేశ్వర ఆధ్వర్యంలో సాయంత్రం చిన్నారులతో కూచిపూడి, భరతనాట్యం, సాంస్క ృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తమ నృత్యంతో అలరించిన చిన్నారులను ప్రోత్సహిస్తూ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ భర్త భజన మండలి కమిటీ సభ్యులు, మహిళలు చిన్నారులు పాల్గొన్నారు

# హంస వాహనంపై అమ్మవారు

- **మంగళ హారతులతో స్వాగతం పలికిన మహిళలు**



**నేరేడుచర్ల అక్టోబర్ 16 మనం న్యూస్:**దేవీ నవరాత్రుల మహోత్సవాలలో సందర్భంగా నేరేడుచర్లలోని శ్రీ విజయ దుర్గ ఆలయంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన హంస వాహన సేవతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది, ఆలయ సమీపంలోని సాగర్ కాలువలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన హంస వాహనాన్ని పూలమాలలతో విద్యుత్ దీపాలతో అలంకరించి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి జై భవాని జై జై భవాని నినాదాలతో హంస వాహన సేవ నిర్వహించగా కాల్వకు ఇరువైపులా మహిళలు భక్తులు భవాని మాలధారలు పూలు జల్లుతూ మంగళ హారతులతో అమ్మవారికి ఘనస్వాగతం పలికారు, నేరేడుచర్లలో గతంలో ఎన్నడూ లేనివిధంగా అమ్మవారిని హంస వాహన సేవ ఏర్పాటు చేయడంతో స్థానిక భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని తిలకంచి భక్తి పారవైశ్యం లో మునిగి పోయారు, అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను అందజేశారు

# అమ్మవారి సన్నిధిలో ఘనంగా కుంకుమ పూజ

**శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన పురోహితులు వెంకట రంగాచారి**

**ఆత్మకూరు ఎస్, అక్టోబర్ 16, మనం న్యూస్:** దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలో ఎస్సీ కాలనీలో ఏర్పాటుచేసిన కనకదుర్గమ్మ అమ్మవారి మండపంలో శుక్రవారం ఘనంగా కుంకుమ పూజ నిర్వహించారు. ఆరో రోజు అమ్మవారిని సరస్వతీ దేవి అవతారంలో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వెంకట రంగాచారి మహిళల చే అమ్మవారికి కుంకుమ పూజలు చేయించారు. అనంతరం గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మహిళా భక్తులు పట్టువస్త్రాలతో సన్మానించారు. పూజా కార్యక్రమం అనంతరం మాల ధరించిన భవాని స్వాములు, మాతలు ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.



# బీబీనగర్కు గోదావరి జలాలు తీసుకొచ్చేందుకు ఎమ్మెల్యే కుంభం ప్రత్యేక చొరవ



**బీబీనగర్, అక్టోబర్ 16 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా బీబీనగర్ ప్రాంతానికి గోదావరి జలాలను అందించే లక్ష్యంతో చేపట్టిన కాలువల నిర్మాణం, నీటి తరలింపు ప్రణాళికకు సంబంధించిన అంశాలపై శుక్రవారం బస్వాపురం రిజర్వాయర్ వద్ద సంబందిత అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ఎమ్మెల్యేతో పాటు మండలానికి చెందిన పీఏసీఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్గౌడ్ పాల్గొన్నారు. గోదావరి జలాలను బీబీనగర్, చిన్నేటి వాగు తదితర ప్రాంతాలకు అందించేందుకు రూపొందించిన ప్రణాళికలు, కాలువల మార్గం, సాగునీటి అవసరాలపై మ్యాప్పు పరిశీలిస్తూ చర్చించారు. రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై దృష్టి సారించారు.

**రైతుల భవిష్యత్తుకు సాగునీటి భరోసా..**



మండలంలో సాగునీటి వసతులు మెరుగుపడితే రైతులకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది. గోదావరి జలాలు అందుబాటులోకి వస్తే బీడు భూములు సాగులోకి రావడంతో పాటు పంటల దిగుబడులు పెరిగి రైతుల ఆర్థిక పరిస్థితి మెరుగుపడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో రైతుల సాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలపై స్థానిక రైతులు ఆశలు పెట్టుకున్నారు. గోదావరి జలాల తరలింపు ప్రణాళిక కార్యరూపం దాల్చి, బీబీనగర్ రైతులకు శాశ్వత సాగునీటి సౌకర్యం అందుబాటులోకి రావాలని రైతులు ఆకాంక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, సర్పంచ్ లు పంజాల శ్రీనివాస్ గౌడ్, దండెం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కుంకుమ పూజలు

- **కుంకుమ పూజలకు అధికంగా విచ్చేసిన మహిళలు**
- **శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన పురోహితులు సత్యనారాయణ శర్మ**
- **కుంకుమ పూజలకు హాజరైన సర్పంచ్ స్వర్ణ ఆలయ కమిటీ చైర్మన్ కోటిరెడ్డి**



**పెన్ పహాడ్ అక్టోబర్ 16 (మనం న్యూస్):** మండలంలోని లింగాల గ్రామంలో కనకదుర్గ దేవాలయంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం కుంకుమ పూజలను వైభవంగా నిర్వహించారు ఈ పూజలకు మహిళ భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు నిర్వహించుకున్నారు దీంతో ఆలయం వద్ద భక్తి భావం నెలకొన్నది గత ఆరు రోజులుగా నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో కనకదుర్గాదేవి శ్రీ సరస్వతి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చింది గ్రామంతో పాటు వివిధ గ్రామాల నుండి మహిళలు, భక్తులు ఆలయానికి విచ్చేశారు భక్తుల రాకతో ఆలయం కిక్కిరిసింది ఆలయ పురోహితులు ఇరువంటి సత్యనారాయణ శర్మ అమ్మవారికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు మహిళలు మొదటగా గౌరీ పూజ నిర్వహించి కుంకుమతో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆలయానికి ఇచ్చేసిన స్థానిక సర్పంచ్ గార్లపాటి స్వర్ణ శ్రీనివాస్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కేసిరెడ్డి కోటిరెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారి చీరలను వేలంపాట వేశారు ఈ వేలం పాట ద్వారా భక్తులు భక్తిశ్రద్ధలతో వారికి కావాల్సిన చీరలను వేలం పాట పాడి దక్కించుకున్నారు సుమారు 50 చీరలను వేలం వేసినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు ఈ కార్యక్రమంలో శివాలయం చైర్మన్ దాచేపల్లి సుధాకర్, కనకదుర్గ ఆలయ కమిటీ సభ్యులు మామిడి శ్రీనివాస్, నూకల వెంకటేశ్వర్లు, ఏసురాజు దుర్గయ్య, పాల్వాయి ప్రభాకర్, మామిడి చంద్రం గౌడ్, దూదిపాల కోటయ్య, మహిళలు,భక్తులు తదితరులు పాల్గొన్నారు..



# తెలంగాణ ఉద్యమ కళాకారులకు అన్యాయమెందుకు?



- సారథి కళాకారులకు హెల్త్ కార్డులు, సర్వీస్ బుక్కులు ఎక్కడ?
- రూ.2.58 లక్షల పీఆర్సీ బకాయిలు వెంటనే విడుదల చేయాలి
- దసరా బోనస్గా ఏరియల్స్ చెల్లించాలని డిమాండ్

బీబీనగర్: అక్టోబర్16, (మనం న్యూస్) : తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఆటపాటలతో ప్రజలను చైతన్యపరిచి, ఉద్యమానికి ఊపిరిగా నిలిచిన సాంస్కృతిక సారథి కళాకారులకు నేటికీ పూర్తిస్థాయి న్యాయం జరగడం లేదని కళాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర సాధన కోసం కాళ్లకు గజ్జెలు, భుజాన గొంగడి వేసుకుని దుమ్ము దూం పాటలతో ఉద్యమాన్ని ముందుకు నడిపించిన తమకు హెల్త్ కార్డులు, సర్వీస్ బుక్కులు, ఇన్సూరెన్స్ సదుపాయాలు కల్పించకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన 583 మంది కళాకారులను గత ప్రభుత్వం గుర్తించి సాంస్కృతిక సారథి ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించిందని వారు గుర్తుచేశారు. సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్ వర్తింపజేస్తామని, రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తిస్తామని, సర్వీస్ బుక్కులు కూడా అందజేశారని తెలిపారు. అయితే ఆ హామీలు ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలుకు నోచుకోలేదని వాపోయారు. కొత్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతైనా తమ సమస్యలు పరిష్కారమవుతాయని ఆశించామని, కానీ నిరీక్షణే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### హెల్త్ కార్డులు లేక వైద్యానికి ఇబ్బందులు..

కళాకారులకు హెల్త్ కార్డులు, జీవిత బీమా సదుపాయాలు కల్పిస్తామని పలుమార్లు హామీలు ఇచ్చినా ఇప్పటివరకు అమలు కాలేదని వారు ఆరోపించారు. విధి నిర్వహణకు వెళ్లే సమయంలో జరిగిన ప్రమాదాల్లో కొందరు కళాకారులు ప్రాణాలు కోల్పోయారని, మరికొందరు అనారోగ్యంతో మెరుగైన వైద్యం అందక మృతిచెందారని తెలిపారు. అయినప్పటికీ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి తగిన ఆర్థిక సహాయం అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మరణించిన కళాకారుల కుటుంబాలను ఆదుకునేందుకు 583 మంది కళాకారులు ఒక్కొక్కరు రూ.10వేల చొప్పున జమ చేసుకుని పరస్పరం సహాయం చేసుకుంటున్నామని వెల్లడించారు. ఉద్యమం కోసం జీవితాలను అంకితం చేసిన కళాకారుల కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానికి లేదా అని ప్రశ్నించారు.

### ఒక్కొక్కరికి రూ.2.58 లక్షల పీఆర్సీ బకాయిలు ఎప్పుడు?

2021 పీఆర్సీకి సంబంధించి ఒక్కొక్క కళాకారుడికి సుమారు రూ.2,58,000 బకాయిలు రావాల్సి ఉన్నాయని, అవి ఇప్పటివరకు చెల్లించలేదని పేర్కొన్నారు. కన్సాలిడేటెడ్ వేతనం మాత్రమే చెల్లిస్తూ, ప్రయాణ భత్యం (టీఏ), దిన భత్యం (డీఏ) కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. తమకు రావాల్సిన పీఆర్సీ, డీఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కళాకారుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అటెండెన్స్ యాప్ అవసరం లేదని చెప్పినప్పటికీ, బలవంతంగా యాప్ను అమలు చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని కళాకారులు ఆరోపించారు. ఔట్సోర్సింగ్ సిబ్బందితో ప్రతిరోజూ ఉదయం 9.30 గంటలకు వీడియో కాల్స్ నిర్వహించి హాజరు తీసుకోవడం తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో క్రమశిక్షణకు తాము వ్యతిరేకం కాదని, అయితే గౌరవప్రదమైన విధానంలో హాజరు నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

### ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలి..

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సంబంధిత శాఖ డైరెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డి తక్షణమే స్పందించి సాంస్కృతిక సారథి కళాకారుల సమస్యలను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేశారు. కళాకారులకు ఉద్యోగ భద్రత కల్పించడం, సర్వీస్ బుక్కులు అందజేయడం, హెల్త్ కార్డులు, ఇన్సూరెన్స్ సదుపాయాలు కల్పించడం, పీఆర్సీతో పాటు డీఏ బకాయిలు చెల్లించడం వంటి సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా తమకు రావాల్సిన బకాయిలను దసరా బోనస్గా వెంటనే విడుదల చేసి, ఉద్యమ కళాకారుల కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గొంతెత్తిన కళాకారుల గొంతుకను ఇప్పటికైనా ప్రభుత్వం వినాలి. ఉద్యమంలో సేవలను గుర్తించినట్లే, వారి జీవితాలకు భద్రత కల్పించి, న్యాయమైన హక్కులను అమలు చేయాలని సాంస్కృతిక సారథి కళాకారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

# కిడ్స్ కింగ్డమ్ పాఠశాల వద్ద గడ్డిలోడుతో వెళ్తున్న డీసీఎంలో అగ్నిప్రమాదం

- సకాలంలో స్పందించిన అగ్నిమాపక సిబ్బంది..
- తప్పిన పెను ప్రమాదం



బీబీనగర్, అక్టోబర్16, (మనం న్యూస్): బీబీనగర్ మండల కేంద్రంలోని కిడ్స్ కింగ్డమ్ గ్రామర్ హైస్కూల్ సమీపంలో గడ్డిలోడుతో వెళ్తున్న డీసీఎం వాహనంలో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ వెంటనే స్థానికులకు సమాచారం అందించడంతో పాటు, అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. సకాలంలో స్పందించడంతో మంటలు మరింత వ్యాపించకుండా అడ్డుకట్ట పడింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. అగ్నిమాపక సిబ్బంది వేగంగా స్పందించడంతో పెను ప్రమాదం తప్పింది.

# భూ రికార్డుల్లో అక్రమ పట్టా మార్పిడిని రద్దు చేయాలి

- కబ్జాలో లేని భూమిని పట్టా మార్పిడి చేయించుకున్నారని ఆరోపణ
- కబ్జా లేని భూమిని భూభారతిలో తొలగించాలి
- తాసిల్దార్ కు ఫిర్యాదు చేసిన నామోజు సువర్ణ



నల్గొండ,అక్టోబర్ 16 ( మనం న్యూస్ ): తమకు చెందిన వారసత్వ భూమి విషయంలో అక్రమంగా పట్టా మార్పిడి జరిగిందని, సంబంధిత భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించి రెవెన్యూ రికార్డుల నుంచి తొలగించడంతో పాటు భూభారతి రికార్డుల్లో పట్టాను రద్దు చేయాలని కోరుతూ మునుగోడు మండలం కొంపెల్లి గ్రామానికి చెందిన నామోజు సువర్ణ (65) శుక్రవారం తహశీల్దార్ నరేష్కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా సువర్ణ తెలిపిన వివరాల ప్రకారం.. తన భర్త నామోజు యాదయ్య ఆరు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మృతి చెందారని పేర్కొన్నారు. తన భర్తకు మద్యం తాగించి ప్రలోభాలకు గురిచేసి, హైదరాబాద్కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి నామోజు వెంకటేశం తండ్రి నారయ్య సెప్టెంబర్ 2018 సంవత్సరంలో చండూరు సబ్రిజిస్ట్రార్ కార్యాలయం ద్వారా ఎ 0.12 గుంటల పట్టా భూమిని తన పేరిట మార్పిడి చేయించుకున్నారని ఆరోపించారు.పట్టా మార్పిడి జరిగిన మరుసటి రోజే విషయం తెలుసుకున్న తాను, తన కుటుంబ సభ్యులు గ్రామ పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించామని తెలిపారు. సదరు భూమి తమ ఆధీనంలో లేదని, అందులో ఇప్పటికే ఇళ్లు, ఆర్అండ్బీ రహదారులు ఉన్నాయని పేర్కొంటూ, అటువంటి భూమిని ఎలా పట్టా చేయించుకున్నారని ప్రశ్నించినట్లు చెప్పారు. దీనికి నామోజు వెంకటేశం రైతుబంధు, రైతు బీమా పథకాల ప్రయోజనాల కోసమే పట్టా చేయించుకున్నానని, ఆ భూమిలో ఇళ్లు, రహదారులు ఉన్న విషయం తనకు తెలుసునని గ్రామ పెద్దల సమక్షంలో చెప్పినట్లు సువర్ణ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

# ఎల్‌నినో పరిస్థితులను రైతులు దృష్టిలో పెట్టుకోవాలి



- ఎట్టి పరిస్థితుల్లో వరి వేయవద్దు
- రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి
- రాష్ట్ర కార్మిక ,ఉపాధి, శిక్షణ శాఖల కార్యదర్శి దాసరి హరిచందన

నల్లగొండ --అక్టోబర్ 16 (మనం ప్రతినిధి ): ఎల్ నినో పరిస్థితిలను దృష్టిలో ఉంచుకొని రైతులు యాసంగిలో ఎట్టి పరిస్థితులలో వరి వేయవద్దని రాష్ట్ర కార్మిక, ఉపాధి, శిక్షణ శాఖల కార్యదర్శి, ఉమ్మడి నల్గొండ జిల్లా ఎల్ నినో ప్రత్యేక అధికారి దాసరి హరిచందన అన్నారు. వ్యవసాయం, పంటలు తాగునీరు, విద్యుత్ తదితర అంశాల పై ఎల్ నినో ప్రభావం పైఉమ్మడి నల్గొండ జిల్లా కలెక్టర్లు, అధికారులతో సమీక్షించే నిమిత్తం శుక్రవారం ఆమె నల్గొండ జిల్లాకు వచ్చారు. సమీక్ష అనంతరం ఆమె కనగల్ మండలం, శేరి లింగోటం వద్ద నీరు లేక ఎండిపోయిన వరి ,పత్తి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా శేరి లింగోటం గ్రామానికి చెందిన వరి, పత్తి రైతులతో ఆమె ముఖాముఖి మాట్లాడారు.ఎల్ నినో ప్రభావం వల్ల వానాకాలం సరైన వర్షాలు రావని, అందువల్ల రైతులు వరి పంట సాగు చేయవద్దని వ్యవసాయ అధికారులు, జిల్లా యంత్రాంగం పదేపదే రైతులకు చెప్పినప్పటికి జిల్లాలోని అనేక ప్రాంతాలలో వరి సాగు చేయడం జరిగిందని అన్నారు. వరి పంట చేతికొచ్చే దశలో భూగర్భ జలాలు లేక వరి పంటలు ఎండిపోతున్నాయని, అలాగే పత్తి పంటలు కూడా ఎండిపోతున్నాయని, దీనివల్ల రైతులకు నష్టం కలుగుతుందని అన్నారు. ఎల్ నినో వల్ల ఎక్కువనీరు అవసరం అయ్యే పంటలు వేస్తే భూగర్భ జలాల అధిక వినియోగంతో పాటు, విద్యుత్ వినియోగం కూడా తిరుగుతుందని, అంతేకాక ఏదో కారణం చేత పంట చేతికి రాకపోతే రైతు తీవ్రంగా నష్టపోవలసి వస్తుందని, ఈ విషయాలన్నీ సొంతంగా అనుభవించిన రైతులు తోటి రైతులకు వారి అనుభవాలను తెలియజేయాలని, మరో రైతు నష్టపోకుండా చూడాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యాసంగిలో జిల్లా రైతులు బోర్లు, బావుల కింద ఎట్టి పరిస్థితులలో వరి వేయవద్దని, దీనివల్ల అన్ని రకాల ఇబ్బందులు ఏర్పడతాయని చెప్పారు. ఇదే విషయాలు తోటి రైతులతో పాటు, ఇతర ప్రాంతాల రైతులకు కూడా తెలియజేసి వారు నష్టపోకుండా చూడాలని కోరారు. తక్కువ నీరు అవసరమయ్యే స్వల్పకాలిక పంటలను సాగు చేసుకునేందుకు ప్రభుత్వం విత్తనాలు,ఇతర సహకారం అందిస్తుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్ ,జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ ,ఉద్యాన శాఖ అధికారి శేఖర్, ఏఈవోలు ,ఇతరులు ఉన్నారు.

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలకు ఆహ్వానం



▸▸ జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్

నలగొండ,అక్టోబర్ 16 (మనం ప్రతినిధి ): పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం, పోలీసు పతాక దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్గొండ జిల్లాలో గల ఔత్సాహిక ఛాయాచిత్ర గ్రాహకులకు ఛాయాచిత్ర, లఘు చిత్ర మరియు విద్యార్థుల వ్యాస రచనకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా పోలీసు అధికారి తెలియజేశారు. పోలీసు పతాక దినోత్సవం, పోలీసు అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరిస్తూ ఈ నెల ఇరవై ఒకటి నుంచి ముప్పై ఒకటి వరకు నిర్వహించనున్న వారోత్సవాలలో భాగంగా అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాల్లో పోలీసుల సేవ, ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలకు సంబంధించి గత సంవత్సరం రెండు వేల ఇరవై ఐదు అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటి వరకు తీసిన మూడు ఛాయాచిత్రాలు, తక్కువ నిడివి మూడు నిమిషాలు గల లఘు చిత్రాలు ఈ పోటీలకు పంపించాల్సి ఉంటుంది. ఆసక్తి గల వారు ఛాయాచిత్రాలు, లఘు చిత్రాల నకళ్లను ఈ నెల ఇరవై ఎనిమిదవ తేదీలోపు ఇచ్చిన అనుసంధానం ద్వారా నమోదు చేసుకోవాలి.

**విద్యార్థులకు వ్యాస రచన పోటీలు:**

పోలీసు పతాక దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అంతర్జాల వ్యాసరచన పోటీ నిర్వహించడం జరుగుతుందని జిల్లా పోలీసు అధికారి తెలిపారు. ఈ పోటీలు మూడు భాషల్లో తెలుగు, ఆంగ్లం, ఉర్దూ లో విద్యార్థులు పాల్గొనవచ్చు.

**వ్యాసరచన అంశాలు:**

ఆరవ తరగతి నుండి పన్నెండవ తరగతి వరకు: ఒకటి. అంతర్జాల నేరాల నివారణలో పోలీసు పౌరుల యొక్క పాత్ర. రెండు. మత్తు పదార్థాల బెడద నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు మత్తు పదార్థాలకు ఎలా దూరంగా ఉండగలరు.

**పట్టభద్ర నుండి స్నాతకోత్తర వరకు:**

ఒకటి. సామాజిక మాధ్యమాల దుర్వినియోగాన్ని అరికట్టడంలో పోలీసుల పాత్ర.రెండు. తెలంగాణను మత్తు పదార్థాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో నా పాత్ర. విద్యార్థులు తమ వ్యాసాలను అక్టోబర్ ఇరవై ఆరవ తేదీ లోగా సమర్పించాలి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుంది. అంతేకాకుండా జిల్లా స్థాయిలో మొదటి, రెండవ, మూడవ స్థానాల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేయబడతాయి.

**పోటీలో పాల్గొనే విధానం:**

ఒకటి. కింద ఇవ్వబడిన అనుసంధానంపై నొక్కి పాల్గొనండి. రెండు. మీ పేరు, విద్యార్హత మరియు ఇతర వివరాలు నమోదు చేయండి. మూడు. వ్యాసాన్ని కాగితంపై రాసి, దానిని చిత్రం లేదా నకలు ఆకృతిలో ఐదు వందల పదాలు మించకూడదు ఎక్కించి పంపించాలి. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి తమ అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతో పాటు, ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా పోలీసు అధికారి పిలుపునిచ్చారు.

# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ



▸▸ మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి

▸▸ మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

నల్లగొండ- అక్టోబర్ 16 (మనం న్యూస్ ):బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి అన్నారు. మహిళా కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి క్యాంపు కార్యాలయం (ఇందిరా భవన్) లో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, కార్యకర్తలు రకరకాల పూలతో బతుకమ్మలను తయారుచేసి బతుకమ్మల చుట్టూ చేరి ఆడి పాడారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు గోపగాని మాధవి మాట్లాడుతూ పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ మన తెలంగాణ ప్రత్యేకతను ప్రపంచానికి చాటిచెబుతుందని పేర్కొన్నారు. మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని, మహిళలందరూ ఐకమత్యంతో పండుగలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. మహిళలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు. మహిళల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ముందుకు పోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి ఎగ్గడి సుజాత, పట్టణ అధ్యక్షురాలు నాంపల్లి భాగ్య నరసింహ, సూరెడ్డి సరస్వతి, స్వాతి కరుణాకర్ రెడ్డి, సదా లక్ష్మీ, స్వరూప, రుద్ర, పద్మ, నారాయణమ్మ, వెంకటమ్మ, సరోజ, నిర్మల, పెరిక లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించాలి

▸▸ ఎల్నినో ముప్పుపై ప్రభుత్వానికి ముందుచూపు ఏది?

▸▸ సీపీఐ యం యల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్



నల్లగొండ ---అక్టోబర్ 16 (మనం న్యూస్ ): ఉమ్మడి నల్లగొండ జిల్లాపై ఎల్నినో ప్రభావం తీవ్రంగా ఉండే అవకాశం ఉందని డిసెంబర్ చివరి నాటికి పరిస్థితులు మరింత దిగజారవచ్చని అధికారులు హెచ్చరిస్తున్న నేపథ్యంలో నల్లగొండను తక్షణమే కరువు జిల్లాగా ప్రకటించాలని సీపీఐ యం యల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ డిమాండ్ చేశారు జిల్లాలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదైందని రానున్న నెలల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని అధికారులు సూచిస్తున్నా క్షేత్రస్థాయిలో రైతులకు ఎలాంటి భరోసా లభించడం లేదని విమర్శించారు నల్లగొండ వ్యవసాయం వర్షాలు భూగర్భ జలాలు సాగునీటి వనరులపై ఆధారపడి ఉందని వర్షాభావం వల్ల రైతులు అప్పుల ఊబిలోకి నెట్టబడతారని గ్రామీణ ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలు నల్లగొండను కరువు జిల్లాగా ప్రకటించాలి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు పరిహారం ఇవ్వాలి రబీ సాగుపై శాస్త్రీయ అవగాహన ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహం ప్రతి ఇంటికి సురక్షిత తాగునీరు బోర్లు చెరువుల సమీక్ష నీటి ప్రణాళికాబద్ధ వినియోగం చెక్డ్యామ్లు ఇంకుడు గుంతల నిర్మాణం పశుగ్రాసం తాగునీటి ముందస్తు ఏర్పాట్లు ఉపాధి హామీ పనుల విస్తరణ వ్యవసాయానికి నిరంతర విద్యుత్ మండలాల వారీగా రైతు సంఘాలతో సమీక్షలు హెచ్చరికలు కాదు ప్రజలకు తక్షణ ఉపశమనం కావాలని ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు.

# చండూరు మున్సిపాలిటీలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

▸▸ అమ్మవారి సన్నిధిలో చిన్నారులకు అక్షరాభ్యాసం

**చండూరు: అక్టోబర్16...మనం న్యూస్:** శ్రీ శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆరో రోజైన శనివారం అమ్మవారు జ్ఞాన ప్రదాయిని చదువుల తల్లి శ్రీ సరస్వతి దేవి అవతారంలో భక్తులకు అభయమిచ్చారు. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని చండూరు మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో భావన ఋషి యూత్ ఆధ్వర్యంలో అమ్మవారి పూజా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన చండూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు గారు అమ్మవారి మండపం వద్ద పలువురు చిన్నారులకు స్వయంగా అక్షరాభ్యాసం చేపించారు. అనంతరం అక్కడ ఉన్న విద్యార్థులకు పలకలు, పెన్నులు, పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేసి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా చైర్మన్ డా. కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ.. విద్య ద్వారా జీవితంలో ఎన్నెన్నో గొప్ప విజయాలు సాధించవచ్చని, చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమన్నారు. చిన్నారులందరిపై సరస్వతి దేవి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భావనఋషి యూత్ సభ్యులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని సరస్వతి దేవిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్సవాల సందర్భంగా వార్డులో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.







# రాయరావుపేట్‌లో అమ్మవారిని దర్శించుకున్న గోలి పింగల్ రెడ్డి



బీబీనగర్: అక్టోబర్16, (మనం న్యూస్) : మండలంలోని రాయరావుపేట్ గ్రామంలోని గ్రామపంచాయతీ సమీపంలో కొలువుదీరిన అమ్మవారిని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మన్నె బాలరాజు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొర్రా రమేష్, ఉపసర్పంచ్ ఎరుకల శివ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వెంకిర్యాలలో దుర్గామాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

▸▸ పాల్గొన్న మాజీ జడ్పీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్..



బీబీనగర్: అక్టోబర్16, (మనం న్యూస్) : మండలంలోని వెంకిర్యాల గ్రామంలో శ్రీ దుర్గామాత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ జడ్పీటీసీ గోలి ప్రణీత పింగళి రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాచమల్ల శ్రీనివాస్, దుర్గామాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ గండు బసవయ్య యాదవ్, మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి, గౌటి మల్లికార్జున, చెరుకు కుమార్ గౌడ్, గ్రామ సర్పంచ్ చింతల నాగలక్ష్మి లక్ష్మీనారాయణ, చింతల శేఖర్ రెడ్డి, గ్రామ పెద్దలు, యూత్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.